క్లుప్తంగా

మంచి నీరు అందించడం అందరి బాధ్యత


ఆర్వో ప్లాంటును ప్రారంభిస్తున్న మాదిరెడ్డి


పీసీపల్లి: ఆర్వో ప్లాంటు ద్వారా సురక్షితమైన మంచినీటిని అందించడం అందరి బాధ్యత అని ముంబై తెలుగు కళాసమితి ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి కొండారెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో మాదిరెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తన తాత గారి జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసుకునే అవకాశం మండల కేంద్రమైన పీసీపల్లిలో రావడం అదృష్టమన్నారు. పీసీపల్లి మున్సుబు తన తాత మాదిరెడ్డి కొండారెడ్డి ఈ ప్రాంతానికి ఎంతో సేవచేశారన్నారు. పీసీపల్లిలో మాదిరెడ్డి కొండారెడ్డి భవన్ ఏర్పాటు చేసి గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మాదిరెడ్డి కొండారెడ్డిని ఎంపీపీ అత్యాల జఘన్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, సొసైటీ చైర్మన్ జయరామిరెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, మూలె బ్రహ్మారెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు. అనంతరం మాదిరెడ్డి చేతులమీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎంపీటీసీలు భూమిరెడ్డ కొండారెడ్డి, ముద్దపాడు సర్పంచ్ మూలె రాజశేఖర్, చీమల బ్రహ్మారెడ్డి, సర్పంచ్ గోపవరపు తిరుపతి నారాయణ, సాంబయ్య, శివరామయ్య, సగిలి శ్రీనివాసులరెడ్డి, యక్కటి వెంకటేశ్వర రెడ్డి ఉన్నారు.

బియ్యం పంపిణీ


బియ్యం బస్తా అందిస్తున్న థెరిస్సా సేవా సమితి నాయకులు

కనిగిరి రూరల్: మహాశివరాత్రి పండుగ సందర్భంగా మదర్‌థెరిస్సా సేవా సమితి సభ్యుడు చెరుకూరి నారాయణ(ఎల్ఐసీ) ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పేదలకు బియ్యం బస్తాలను పంపిణీ చేశారు. ఇందిరా కాలనీకి చెందిన కొప్పరపు నారారయణమ్మకు, పాతూరుకు చెందిన చెరుకూరి వరమ్మకు బియ్యం బస్తాలు సరుకులు అందచేశారు. సయ్యద్ నాయబ్ రసూల్, పసుపులేటి అరుణోదర్, కోఆప్షన్ సభ్యుడు జి. అబ్రహం లింకన్, ఏఎంసీ డైరెక్టర్ బొట్టు శ్రీను, ఆర్ఎంపీ వైద్యుడు ద్రోణాదుల చెంచులు, ఆర్యవైశ్య నాయకుడు వాగిచర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా శివరాత్రి పూజలు


పసుకుదురులో ప్రత్యేక అలంకరణలో ప్రాచీన శివలింగం


చెన్నిపాడులో సంగమేశ్వరునికి పూజలు చేస్తున్న మంత్రి సురేష్


నందనమారెళ్ల గుడిలో ప్రత్యేక పూజలు చేస్తున్న దద్దాల నారాయణ యాదవ్, మాజీ మంత్రి ముక్కు కాశి రెడ్డి


జరుగుమల్లి ప్రత్యేక అలంకరణలో ప్రసన్న కాలభైరవ స్వామి

● భక్తిశ్రద్ధలతో శివరాత్రి పూజలు

కనిగిరి రూరల్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పట్టణంతో పాటు, మండలంలోని వివిధ గ్రామాల్లోని శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మార్మోగాయి. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ శ్రీ విజమార్తండేశ్వర స్వామి గుడి, నందనమారెళ్లలోని ఆలయాల్లో విశిష్ట పూజలు చేశారు. అలాగే నందనమారెళ్ల గుడిలో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల్లో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి విశిష్ట పూజలు చేశారు. దద్దాల నారాయణను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు, ఎంపీపీ ప్రకాశం, వైస్ చైర్మన్ పులి శాంతి, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, సిరుప గోవర్ధన్ రెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, చింతం శ్రీను, పెన్నా ఏడుకొండలు, దాసరి మురళీ, శ్రీహరిరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, మాలీ యాదవ్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

టంగుటూరు: మహా శివరాత్రి సందర్భంగా జమ్ములపాలెం లోని 108 శక్తి పీఠ సమేయ 1116 శివలింగాల ఆలయంలో పంచముఖేశ్వరుడుకి పంచామృత అభిషేకాలు, తులసి పూజలు, తదితర విసిష్ట పూజలు నిర్వహించారు. పసుకుదురు గ్రామంలో సాక్షాత్తు శ్రీరామ చంద్రుడు పతిష్ఠించి పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సింగరాయకొండ(మర్రిపూడి): చిన్న కనుమళ్ల లోని శ్రీ రాజరాజేశ్వరీ, జగదీశ్వరీదేవి, అమర లింగేశ్వరస్వామి దేవస్థానంతో పాటు పలు చోట్ల భక్తులకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు.

పొన్నలూరు: చెన్నిపాడులో వెలసిన సంగమేశ్వర స్వామికి భక్తులు శుక్రవారం విశిష్ట పూజలు నిర్వహించారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ


కొండారెడ్డిపల్లి శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న యక్కంటి శ్రీనివాసులరెడ్డి, నాయకులు


కారుమంచి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్


భైరవకోన: పరమేశ్వరుడు, దుర్గాదేవి విగ్రహం వద్ద పూజల్లో పాల్గొన్న సమన్వయకర్త దద్దాల, నాయకులు


పామూరు: వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావుతో పాటు పలువురు మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం చైర్మన్ వెన్నపూస మాల్యాద్రి రెడ్డి, ఆలయ పెద్దలు వసతులు ఏర్పాటు చేశారు.

టంగుటూరు: కారుమంచిలోని మహా శివరాత్రి సందర్భముగా శ్రీ మద్విరాట్ పోతులూరి సంతాన వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జరుగుతున్న కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పూజలు చేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి, పార్టీ నాయకులు సూరం రమణారెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆలయ ధర్మకర్త నీరుకొండ సింగయ్య, మండల పార్టీ అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆనం సత్యనారాయణరెడ్డి, నాయకులు బత్తుల శ్రీనివాస్, కాపా శ్రీనివాసరెడ్డి, మన్నం వెంకటేశ్వర్లు, గాలి కోటేశ్వరరావు, మన్నం కోటేశ్వరరావు, రత్నం బడ్డీపూడి, బ్రహ్మయ్య, అయినంపూడి, కొప్పోలు కోటయ్య, గడ్డం రామారావు, కొప్పోలి మల్లి, ముక్కు శ్రీను, ముక్కు రవి, బాలకోటిరెడ్డి, అంకమ్మరావు, సూరం కృష్ణారెడ్డి, గడియం శ్రీనివాసరెడ్డి, జయరామిరెడ్డి, జంపని వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండల పరిధిలోని పలు శివాలయాలు విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కె.బిట్రగుంట ప్రసన్న కాల భైరవ స్వామి దేవాలయంలో తమిళనాడు నుంచి వచ్చిన ప్రత్యేక వేద పండితులచే కుండా భాస్కరరెడ్డి-సునీత దంపతులచే కాల భైరవ స్వామికి హోమాలు, అభిషేక పూజలు నిర్వహించారు.

పామూరు: స్థానిక వల్లీసమేత భుజంగేశ్వరస్వామి, ద్వాదశజ్యోతిర్లింగ ఆలయం, బొట్లగూడూరులోని కామాక్షీసమేత రామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అనుమునిగిరి, పామూరు భుజంగేశ్వరాలయంలో వైఎస్సార్ సీపీ కనిగిరి సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించగా, దేవస్థాన చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, పశుపులేటి రఘురాం ఆయనను ఘనంగా సన్మానించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కందుల శ్రీనివాసరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, గట్లా విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పామూరు: మండల కేంద్రమైన పామూరు నెల్లూరు రోడ్డులోని బ్రహ్మంగారి మఠంలో వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబల కల్యాణోత్సవం అర్చకుల వేదమంత్రాల నడుమ శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

హనుమంతునిపాడు: మండలంలో వీరరాంపురంలో అమ్మా మల్లేశ్వరి ఆలయంలో, ముప్పళ్లపాడు త్రిపుర సుందరి ఆలయంతో సహా పలు చోట్ల పూజలు జరిగాయి. కొండారెడ్డిపల్లి శివాలయంలో మండల వైఎస్సార్ పార్టీ నాయకులు కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గ్రామ సర్పంచ్‌లు కలుకూరి దేవకుణమ్మ, కత్తిరాజారావు, ఏరువ వెంకటరెడ్డి మొక్కులు తీర్చుకున్నారు.

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భైరవకోన తోపాటు మిట్టపాలెం నారాయణస్వామి ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ప్రసిద్ధ భైరవకోన క్షేత్రానికి వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌కు ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, ఈవో నర్రా నారాయణ రెడ్డి, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, కదిరి పార్థసారధి, ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయ రెడ్డి, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి, గుంటక తిరుపతిరెడ్డి, యం.కస్తూరిరెడ్డి, బసివి చంద్రశేఖర్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సీహెచ్ రాధాకృష్ణారెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, కల్లూరి రామిరెడ్డి, పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్ రెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, ఎస్. ప్రకాష్‌రెడ్డి, అంబాల సుబ్బారెడ్డి, శేఖర్‌రెడ్డి, పులి చంద్రశేఖర్ పలువురు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి రాగా చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కొమ్మినేని వెంకట్రావు, పీడీసీసీబీ చైర్మన్ వైఎం.ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన, వెంకటరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మిట్టపాలెం నారాయణస్వామి


జలపాతం వద్ద భక్తులు


సింగరాయకొండ మండలం చిన్నకనుమళ్లలో శివలింగానికి పూజలు


జరుగుమల్లి: భుజంగేశ్వర ఆలయం వద్ద దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు

ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, గుంటక తిరుపతి రెడ్డి, సీహెచ్.రాధాకృష్ణారెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, అంబాల శేఖర్‌రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో సమష్టిగా పని చేయాలి

టంగుటూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అంతా సమష్టిగా పని చేసి కొండపి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాని ఎగరవేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. టంగుటూరులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పార్టీ ఆఫీసును శుక్రవారం పరిశీలించి, పార్టీ కార్యకర్తలతో ముఖాముఖి అయ్యారు. గత ప్రభుత్వంలో టీడీపీ.. రైతులను, డ్వాక్రా అక్క చెల్లెమ్మలను ఏ విధంగా మోసం చేశారో వివరించాలన్నారు. సూదనగుంట నారాయణరావు, చింతపల్లి హరిబాబు, మల్లవరపు రాఘవరెడ్డి, ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, కొండపి ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర, వైఎస్సార్ టీఎఫ్ నాయకులు సూదనగుంట వెంకటస్వామి, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, చిడిపోతు సుబ్బారావు, ఆన ం సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు మూలగుంటపాడులో పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడులో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం, కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, గ్రామంలోని ఐటీఐ కాలేజీ నుంచి ప్రారంభమవుతుందని వివరించారు.


టంగుటూరు నాగర్పమ్మ దేవస్థానంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

నాగార్పమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు

టంగుటూరు: నాగార్పమ్మ దేవస్థానంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రత్యేక పూజలు, గోత్రనామార్చనలు నిర్వహించారు. సూదనగుంట నారాయణరావు, చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, కొండపి ఏఎంసీ డైరెక్టర్ కొమ్ము సురేంద్ర, వైఎస్సార్ టీఎఫ్ నాయకులు సూదనగుంట వెంకటస్వామి, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, తదితరులు పాల్గొన్నారు.


టంగుటూరులో కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

సిద్ధం సభ విజయవంతం చేయండి


గుడిపాటిపల్లిలో మాట్లాడుతున్న కటికల వెంకటరత్నం

వెలిగండ్ల: ఈనెల 10వ తేదీన మేదరమెట్లలో జరగనున్న సిద్ధం సభ విజయవంతం చేయాలని ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, సింగిల్‌విండో చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని గుడిపాటిపల్లి గ్రామ సచివాలయం ఆవరణలో శుక్రవారం సాయంత్రం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధం సభకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో సిద్ధం సభకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగేశ్వరరావు, చెన్నకృష్ణ, ముసలయ్య, తిరుపాలు, బత్తుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

శివస్వాములకు వైద్యసేవలు

దర్శి: పట్టణానికి చెందిన జమాల్ ప్రజా వైద్యశాల అధినేత, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం అధికార ప్రతినిధి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా శ్రీశైలం ఘాట్ రోడ్డులో కాలి నడకన శ్రీశైలం వెళ్లే భక్తులకు వైద్య సాయం అందిస్తున్నారు. బాషా ముస్లిం మతస్తుడైనా తోటి వారికి సేవ చేయడమే లక్ష్యంగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు డాక్టర్ ఎస్ఎం బాషాకు అభినందనలు తెలిపారు.

వైఎస్సార్ సీపీ జెండా ఎగరాలి


దద్దాల నారాయణ యాదవ్‌ను సన్మానిస్తున్న ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజు

కనిగిరి రూరల్: మనమంతా సమష్టిగా పనిచేసి కనిగిరి కోటపై మరలా వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేయాలని.. జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం అని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక 12వ వార్డు ఎస్సీ కాలనీలో ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్ రాజును శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమావేశంలో దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పార్టీలోని సీనియర్ల సూచనలు, సలహాల మేరకే ముందడుగు వేస్తానని చెప్పారు. పార్టీ శ్రేణులంతా ఐక్యతగా పనిచేసేందుకు సంసిద్ధులు కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం సాల్మన్ రాజు పార్టీ నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ను సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, సీహెచ్ కిరణ్, సీహెచ్ కిషోర్, రవి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కౌన్సిలర్లు దాసరి మురళీ, పెన్నా ఏడుకొండలు, చింతం శ్రీనివాసుల యాదవ్,దాదిరెడ్డి మాల కొండారెడ్డి, సిరుప గోవర్ధన్ రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, భాస్కర్, మూలే గోపాల్ రెడ్డి, సర్పంచ్ ముద్దా బాబు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గుడ్లూరు: మండలంలోని దారకానిపాడు, పోట్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఈ రెండు సబ్‌స్టేషన్ల పరిధిలో మెయింటెనెన్స్ పనులు చేస్తున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వ్యవసాయానికి ఉదయం 5 గంటల నుంచి విద్యుత్ సరఫరా అందిస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

పురుషులకు దీటుగా ఎదుగుతున్న మహిళలు

సింగరాయకొండ(మర్రిపూడి): నేటి ఆధునిక సమాజంలో మహిళలు పురుషులకు దీటుగా బలీయమైన శక్తిగా ఎదుగుతున్నారని జెడ్పీ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ అన్నారు. సింగరాయకొండలోని తన నివాసంలో శుక్రవారం వాసవీ వనితాక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మాట్లాడారు. గతంలో మూఢాచారాల కారణంగా మహిళలు అణచివేతకు గురయ్యారని.. కానీ నేడు ప్రభుత్వాలు మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని గుర్తు చేశారు. వనితా క్లబ్ అధ్యక్షురాలు యేల్చూరి భవాని ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అరుణను పూలమాల, శాలువాతో సత్కరించారు. క్లబ్ సెక్రటరీ కొత్తమాసు ఉదయలక్ష్మి, ట్రెజరర్ శ్రీరాం సుశీల, మహిళలు పాల్గొన్నారు. అలాగే స్వాంతన సమితి సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధి జయకుమార్ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవిని సత్కరించారు.

ఘనంగా మహిళా దినోత్సవం

కనిగిరి రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. మహిళా సాధికరతే ప్రభుత్వ లక్ష్యమని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజు భార్గవి, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మహిళా వైద్యులను, మహిళా నాయకులను దద్దాల మంజు భార్గవి, వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, పులి శాంతి ఆధ్వర్యంలో సత్కరించారు. వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు పసుపులేటి దీప, దేవకి సత్యావతి, ఎస్కే జాస్మిన్, రామనబోయిన ప్రశాంతి పాల్గొన్నారు.


వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బందిని సన్మానిస్తున్న ఏపీఎం, సిబ్బంది

ప్రభుత్వ వైద్యశాలలో..

స్థానిక ప్రభుత్వ వైద్య శాలలో కేఎస్ఎం ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, కౌన్సిలర్ ఎస్కే జాస్మిన్, జి. అబ్రహం లింకన్, కనమర్ల పుడి లక్ష్మీ మోహన్, నాగూర్‌బీ, భారతీ, షకీలా, నాగమణి పాల్గొన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో మహిళా సీసీలను, సమాఖ్య అధ్యక్షులను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఏపీఎం జీవరత్నం, సీసీలు జిలాని, శ్రీను, సుబ్రహ్మణ్యం, వజ్రమ్మ, ఎల్‌సీ సుబ్రహ్మణ్యం, నాగలక్ష్మి, షమీలా తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సీఎస్‌పురం (పామూరు): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వైఎస్సార్ క్రాంతిపథం ఏపీఎం గంటా విద్యాసాగర్ అన్నారు. మహిళాదినోత్సవం శుక్రవారం స్థానిక వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సిబ్బంది నారాయణమ్మ, సువార్తమ్మలను ఘనంగా సన్మానించారు. సీసీలు మస్తాన్‌రెడ్డి, వీఓఏలు, మహిళలు పాల్గొన్నారు.

వెలిగండ్ల: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీడీఓ రామచంద్రయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతి రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీపీ రామన మహాలక్ష్మిని ఘనంగా సన్మానించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహిళలకు రాజకీయాల్లో, నామినేటెడ్ పోస్టుల్లో సమాన హక్కులు కల్పించారన్నారు. వై. నాగూర్‌యాదవ్, ఎలికె నారాయణ, కె. వెంకట్రామయ్య, సర్పంచ్ టి. సురేష్, వెలుగు సీసీలు పాల్గొన్నారు.

సేవే లక్ష్యంగా మలినేని లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు


మలినేని చారిటబుల్ ట్రస్టు ప్రారంభోత్సవం సందర్భంగా తోపుడు బండ్లు అందజేస్తున్న దృశ్యం

సింగరాయకొండ(మర్రిపూడి): మలినేని లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు కృషి చేస్తారని సేవే లక్ష్యంగా ట్రస్టు ఏర్పాటు చేశామని కెనరా బ్యాంకు ఆర్ఎం బీఎస్ మారుతి శశిధర్ అన్నారు. సింగరాయకొండ మండలం కనుమళ్ల పంచాయతీలోని మలినేని లక్ష్మయ్య గ్రూప్ కాలేజీస్ ఆవరణలో మలినేని లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు ఏర్పాటు చేసిన మలినేని లక్ష్మయ్య దాతృత్వాన్ని కొనియాడారు. ట్రస్టు ఆధ్వర్యంలో చాకివర్లకు చెందిన ద్వారం భాస్కర్, కరేడుకు చెందిన డి.విశ్వనాథంకు ఆయన తోపుడు బండ్లు అందజేశారు. సీనియర్ అడ్వకేట్ పి.గోవిందయ్య, ట్రస్టు సెక్రటరీ కె.నారాయణ, ట్రెజరర్ శ్రీరాంమూర్తి, డాక్టర్ స్వర్ణ వెంకటేశ్వరరావు, రిటైర్డ్ డీడీ అంకిరెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఇన్‌చార్జి హారిక, ఘట్టమనేని సుబ్బారావు, మలినేని పున్నయ్య, ఇంజినీరింగ్ కాలేజి అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.